

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం

## - నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం తాడూర్ మండలంలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రామన్‌గౌడ్, గద్ద శ్రీను, లాల్ పాషా, అప్సర్‌ఖాన్, జావేద్‌లతో పాటు మరికొంత నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

# అందుబాటులో లేని కార్యాలయం!

- గ్రామానికి ఆమడ దూరంలో అగ్రికల్చర్ కార్యాలయం
- అవస్థలు పడుతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు



రైతు వేదికనే మండల వ్యవసాయ కార్యాలయంగా మార్చిన వైనం

**భూత్పూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త :** మండల వ్యవసాయ కార్యాలయం రైతులకు అందుబాటులో లేకుండా ఉంది. ఈ కార్యాలయం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున రైతులు తమ సమస్యల పరిష్కారానికి రెండు కిలోమీటర్లు నడవాల్సిందే. ఇదివరకు రైతులకు అత్యంతావశ్యమైన మండల పశువైద్య కార్యాలయం, మండల వ్యవసాయ కార్యాలయం, సింగిల్ విండో కార్యాలయం ఒకేచోట అదియును భూత్పూర్ బస్టాండ్‌కు సమీపంలో చౌరస్తాలోనే ఉండేవి. అన్ని కార్యాలయాలు అక్కడనే ఉండి రైతులకు అందుబాటులో ఉండగా ఒక్కవ్యవసాయ కార్యాలయం మాత్రమే రెండు కిలోమీటర్ల దూరంలో ఏరిపారేసినట్లుగా ఉండి తమకు ఇబ్బంది కలిగిస్తోందనిపలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరికి అందుబాటులో ఉన్న పాత కార్యాలయాన్ని కాదని ఆమడదూరంలో ఉన్న రైతు వేదికలోకి మార్చడం సబబు కాదని రైతుల సమస్యలు పరిష్కరించుకునే క్రమంలో రైతు కమిటీలు సమావేశాలు జరిపే రైతు వేదికను మండల వ్యవసాయ కార్యాలయంగా మార్చడమేంటని పలువురు రైతులు ప్రశ్నిస్తూ పెదవి విరుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు తమ కష్టాలను గుర్తెరిగి తక్షణం వ్యవసాయ కార్యాలయాన్ని మునుపటి పాత కార్యాలయంలోకి మార్చాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# పీయూలో మారథాన్ 5కె రన్



5కె రన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 05 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో యూత్‌ఫెస్ట్ సందర్భంగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ జిల్లా ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా పియూలో 5కె మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రన్‌ను ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డా. ప్రవీణ, జిల్లా అడిషనల్ డిఎంహెచ్‌ఓ జరీనాబేగంతో కలిసి ప్రారంభించారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, పీయూ విద్యార్థులు ఈ పోటీకి వచ్చిన ఇతర డిగ్రీ కాలేజ్ విద్యార్థులు మారథాన్ రన్‌లో బాల బాలికలు వంద మందికి పైగా హాజరయ్యారు. ఇందులో బెస్ట్ ముగ్గురిని ఎంపిక చేశారు. వీరిలో ఎంపికైన వారిని ఈనెల 21న హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో జరిగే అంతర్జాతీయ యువజన ఫెస్ట్ కార్యక్రమానికి హాజరవుతారని ఎయిడ్స్ హెచ్ఐవి ప్రోగ్రాం మేనేజర్ శ్రీశైలం తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి. స్వరూప, డా. గాలెన్న, రాఘవేందర్‌రెడ్డి, డా. చిన్నదేవి, డా. ఈశ్వర్, డా. నాగరాజు, పిఆర్‌ఓ ఎస్‌ఎన్ అర్జున్‌కుమార్, పియు పిడి డా. వై. శ్రీనివాస్, శ్రీనాథ్, పవన్, మనెనమ్, ఎన్జీఓ సిబ్బంది పియు స్పోర్ట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అదనంగా పోలింగ్ స్టేషన్ల అవసరం ఉంటే

# తమ దృష్టికి తీసుకురావాలి : ఆర్డీఓ

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త :** జిల్లాలో సవరించిన నూతన ఓటరు జాబితాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న పోలింగ్ స్టేషన్లకు అదనంగా ఏమైనా పోలింగ్ స్టేషన్‌లు అవసరం ఉంటే సూచనలు ఇవ్వాలని ఆర్డీఓ రామ్‌చందర్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు కోరారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు కావడం, కొంత మంది ఇతర పోలింగ్ స్టేషన్లకు మారడం లేదా నియోజకవర్గం మారడం వంటి మార్పులు చేర్పులు జరిగాయని ఇందుకు అనుగుణంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్నపోలింగ్ స్టేషన్లకు అదనంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచడం లేదా వాటికి ఇతర స్థలాలకు మార్చడం వంటి సూచనలు ఉంటే చెప్పాలని పొలిటికల్ పార్టీ ప్రతినిధులను కోరారు. ఇందుకు స్పందించిన పార్టీ ప్రతినిధులు కొన్ని సూచనలు చేశారు. సమావేశంలో మధుసూదన్, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ రాంచందర్

## నిరుద్యోగ యువతకు భృతి చెల్లించాలి



తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం ఇస్తున్న బిజెవైఎం నాయకులు

**ఇటిక్యాల, ఆగస్టు 05 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో 10సంవత్సరాలుగా యువతకు ఉద్యోగాలు రాలేదని ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసిన నిరుద్యోగ భృతిని యువతకు చెల్లించాలని బిజెవైఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ వెంకటేశ్వర్లు ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ పలు అంశాలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రెండోసారి ఎన్నికల ప్రచారంలో యువతకు నెలకు 3016 రూపాయల ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లిస్తానని మాట ఇచ్చి 56నెలలు గడిచిందని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నిరుద్యోగికి ఇప్పటివరకు 1లక్ష 68 వేల896 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్‌లీకేజీ ప్రమేయం ఉన్న డైరెక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బిజెవైఎం నాయకులు రాజేష్, కిశోర్, నవీన్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు సీపీఎం ఆర్థిక సాయం



వరద బాధితుల కోసం బెడ్ షీట్స్ వితరణ చేస్తున్న డాక్టర్ మురళీధర్

**వనపర్తి టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల కోసం సీపీఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సహాయనిధి సేకరించారు. ములుగు జిల్లా వరద బాధితుల కోసం సేకరించిన నిధులను సీపీఎం రాష్ట్ర కమిటీ అందజేసినట్లు జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీన సీపీఎం రాష్ట్ర కమిటీ బ్యాంకు ఖాతాలో జమ రూ.21,725 , 5వ తేదీన రూ.9700, 100 బెడ్ షీట్స్ రూ.20వేలతో కలిసి మొత్తం రూ.51,425 రాష్ట్ర కమిటీకి జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్థిక సహాయం అందజేయడంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ మురళీధర్ 100 బెడ్ షీట్లను అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ధన్యవాదాలు తెలిపారు.

## గార్లపాడును మండలం చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జెఏసి నేతలు



**కోయిల్‌కొండ, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండలంలోని గార్లపాడును రెండవ మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి నేతలు గత రెండు వందల రోజులుగా చేస్తున్న రిలే నిరవధిక దీక్షల శ్రమకు ఫలితం దక్కిందని మండల జెఏసి కన్వీనర్ ఎం. రామునాయక్, కో కన్వీనర్ వెంకట్రామిరెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి గార్లపాడును మండలంగా ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించడంతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి మండల సాధన సమితి నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల సాధన కోసం ఎమ్మెల్యే చూపిన అభిమానాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని ఎమ్మెల్యే వెంబడి ఈ ప్రాంత ప్రజలు ఉంటారని వారన్నారు. కార్యక్రమంలో జెఏసి నేతలు దమాయపల్లి వెంకటేష్, చింతకిందినారాయణ, జంగంఆంజనేయులు, కృష్ణయాదవ్, రఘు నాయక్, రవి, రాజు, అంజి, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ వద్ద గ్రామస్తుల ఆందోళన

- ఇంటి నిర్మాణం కోసం ఇసుక పర్మిషన్ ఇవ్వాలి..
- అడిగితే పట్టించుకోని తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని మాగనూరు గ్రామస్తుల డిమాండ్

**మాగనూరు, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక పర్మిషన్ ఇవ్వాలని శనివారం మాగనూరు గ్రామస్తులు తహసిల్దార్‌ను అడిగితే మీకు ఎలాంటి పర్మిషన్ లేదు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని దురుసుగా మాట్లాడారని గ్రామస్తులు ఇసుక రీచ్ దగ్గరికి వెళ్లి ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పూర్తిగా ఆపివేసి ధర్నా నిర్వహించారు. ఈ విషయంపై గ్రామస్తులు మైనింగ్ ఆఫీసర్ రమేష్ వివరణ కోరగా కలెక్టర్ గ్రామ పంచాయతీలో ఉన్నప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ఖచ్చితంగా పర్మిషన్ ఇవ్వమని చెప్పారని కాబట్టి ఇంటి నిర్మాణంకోసం గ్రామస్తులు అనుమతి తీసుకుని ఇసుక తరలించుకోవచ్చన్నారు. కానీ తహసిల్దార్ మాత్రం పర్మిషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా తన ఇష్ట వచ్చినట్లు ఎలాంటి పర్మిషన్ లేదు. కలెక్టర్ ఇవ్వని చెప్పారు అని కుంటి సాకులు చెబుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక పర్మిషన్ ఇవ్వకపోవడంతో ఇసుక రీచ్ వద్ద టిప్పర్లను దాదాపు 5 గంటలసేపు నిలిపివేశారు. ఇసుకను తరలించేవారు ఇచ్చే అక్రమ డబ్బులకు అమ్ముడు పోతున్నారని అలాంటి తహసిల్దార్‌ను ఇక్కడి నుంచి వెంటనే సస్పెండ్‌చేయాలని లేకుంటే కార్యాలయంముందు ధర్నా నిర్వహిస్తామని వారన్నారు. మాగనూరు ఎస్సై మల్లేష్ చేరుకుని గ్రామ ప్రజలకు సర్దిచెప్పి ఖచ్చితంగా ఇసుక పర్మిషన్ కొరకు ఉన్నతాధికారులకు సమస్యను తెలిపి పర్మిషన్ వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన తహసిల్దార్‌పై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తహసిల్దార్‌పై చర్యలు తీసుకుని గ్రామస్తులకు ఇంటి నిర్మాణానికి ఇసుక అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



ఇసుక రీచ్ వద్ద ఆందోళన చేస్తున్న మాగనూరు గ్రామస్తులు

# ఘనంగా బిఆర్‌ఎస్ నాయకులు దేవర మల్లప్ప జన్మదినోత్సవం





దేవర మల్లప్ప జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** తెలంగాణ భారత రాష్ట్ర సమితి మాజీ ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవరి మల్లప్ప జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామం ఫామ్ హౌస్‌లో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలోని పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

పెద్దఎత్తున కేక్ ఏర్పాటు చేసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నియోజకవర్గ వ్యాప్తంగా తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా వందనాలు అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయం నుండి ఇప్పట వరకు ఈ నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని గ్రామ గ్రామాల్లో బిఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలని ధృఢ సంకల్పంతో గత కొన్న సంవత్సరాల నుంచి పార్టీ అభివృద్ధి కొరకు పని చేశానని అన్నారు. తమ కుల సభ్యులు చాలా వరకు అభివృద్ధి చెందుతున్నారని అలాగే ఈ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకు మా గొల్ల కురుమ యాదవులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని త్వరలోనే సీఎం కెసిఆర్ కలుస్తానని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మీడియా మిత్రులు మాజీ మార్కెట్ ఛైర్మన్ నర్సింహగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, బిల్డర్ తాయప్ప, బండారి ఆనంద్, చెన్నయ్యగౌడ్, మైముద్, అనిల్ గుడిగండ్ల, ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిందితులకు శిక్ష పడటంలో డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకం

## గద్వాల జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** ఆయా కేసులలో నిందితులకు శిక్ష పడటంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకమని అందుకు కోర్టు డ్యూటీ అధికారులు వారి వర్క్‌ను రివ్యూ చేసుకోవడంతో పాటు ట్రయల్ కేసులలో సాక్షులను హాజరయ్యేటట్లు చూడటం, బ్రీఫింగ్ చేయడం వంటివి పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ సృజన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కోర్టు లైసన్ అధికారులకు, కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో కోర్టు వర్టికల్ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న కేసులలో నిందితులకు శిక్షల శాతం పెంచేందుకు ఎప్పటికప్పుడు సమ్మన్స్ సర్వ్ చేయడం, ఆయా కేసులలో ఎప్పటికప్పుడు సీజ్ చేసి ప్రాపర్టీని కోర్టులో ప్రవేశపెట్టడం తదితర అంశాల గురించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ చార్జి షీట్ అయిన అన్ని కేసులలో ఎప్పటికప్పుడు ప్రాపర్టీని కోర్టులో ప్రవేశపెట్టాలని, సమ్మన్స్ పెండింగ్ లేకుండా సర్వ్ చేయాలని అన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు ప్రతిరోజు విధులకు కోర్టులో రోజువారి వర్క్‌ను రివ్యూ చేసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు కోర్టులలో జరిగే యాక్టివిటీస్ తెలుసుకుంటూ ఉండాలని అన్నారు. చార్జిషీట్ అయిన కేసులలో సిసి మెంబర్లుపొందాలని సూచించారు. సమావేశంలో డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ రామస్వామి, ఐటిసెల్ ఎస్సై రజిత, లైసనింగ్ అధికారులు ఎస్సై రషీద్, ఏఎస్సై నర్సింలు, కోర్టు లైసెన్స్ ఎస్సై రమాదేవి, ఆయా పోలీస్ స్టేషన్‌లో కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ఎన్.రవి

## చిరు వ్యాపారులకు చెక్కులు అందజేత

**కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి పీఏసీఎస్ ద్వారా ఆరుగురు లబ్ధిదారులకు రూ.8లక్షల రుణం మంజూరు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో రుణాలు చెల్లించి పీఏసీఎస్ సంస్థకు సహకరించాలని చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కోరారు. లబ్ధిదారులకు కార్యాలయ ఆవరణలో శనివారం చెక్కులను అందించారు.

కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు రామునాయక్, వెంకటయ్య, సీఈఓ వెంకట్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి రక్ష

- ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి
- పుట్టిన శిశువుకు అర గంటలోపు పాటు పట్టిస్తే అనేక ప్రయోజనాలు
- ఈనెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు



**వనపర్తి వైద్య విభాగం, ఆగస్టు5, ప్రభాతవార్త:** తల్లిపాలే బిడ్డ ఆరోగ్యానికి రక్ష. బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాడు. బిడ్డ రోగాల బారినపడకుండా రక్షణ కవచంలా పని చేస్తాయి. పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే బిడ్డతో పాటు తల్లికూడా ఆరోగ్యంగా ఉంటుంది. పసి పిల్లలకు అమృతం వంటి తల్లిపాలు, వాటి విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నది. క్షేత్రస్థాయిలో ఏడు రోజుల పాటు అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తున్నారు. తల్లిపాలు రోజుకు ఎన్నిసార్లు ఇవ్వాలి, బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాలు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, తదితర విషయాలను వివరిస్తున్నారు. బిడ్డ పుట్టిన తరువాత అరగంటలోపు వచ్చే పాలను ముర్రుపాలు అంటారు. ఇవి శిశువుకు ఖచ్చితంగా పట్టాలి. తద్వారా రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు సమతుల ఆహారం అందుతుంది. వీటిలో మాంసకృత్తులు విటమిన్ ఏ ఉంటుంది. బిడ్డకు వ్యాధులు రాకుండా జీవితకాలం కాపాడతాయి. శిశువు పేగులను శుభ్రం చేసి మల, మూత్ర విసర్జనకు తోడ్పడతాయి. ఆరు నెలల వరకు బిడ్డకు తప్పనిసరిగా ప్రతి రోజు మూడు నుండి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలి.

**తల్లికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:** బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా మంచిదే. ప్రధానంగా ఆమెలో అధిక కేలరీలు తగ్గేందుకు వీలవుతుంది. గర్భధారణ సమయంలో లావుగా అయ్యే తల్లులు, ఆ తరువాత సన్నబడేందుకు బిడ్డకు పాలు ఇవ్వడం ఎంతో మేలు చేస్తుంది. వ్యాయామాలు చేస్తు, సమతుల ఆహారం తీసుకుంటే తల్లి అధిక బరువు తగ్గేందుకు వీలవుతుంది. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల ఆక్సిటోసిన్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. అది తల్లి ఆరోగ్యానికి మంచిది. బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. బ్రెస్ట్ క్యాన్సర్ వంటి ఇతర వ్యాధులు రాకుండా చేస్తుంది. పసి పిల్లల తల్లులు పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ పసిపిల్లలకు పాలు ఇవ్వడం తల్లిబిడ్డల ఇద్దరి ఆరోగ్యానికి చాలా మంచిది. చిన్న పిల్లలు ఉన్నప్పుడు పని ఒత్తిడి తగ్గించుకోవడానికి కుటుంబ సభ్యుల సహకారం తీసుకుంటూ ఉండాలి. అవసరం అయినప్పుడు వైద్య నిపుణులను సంప్రదించాలి. వారి సలహాలను తీసుకోవాలి.

**తల్లిపాలు ఎంతో మేలు : డాక్టర్ అరుణ కుమారి, గైనకాలజిస్ట్**

తల్లిపాలతో తల్లి బిడ్డకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. తల్లిపాలపై పెరిగే పిల్లలు చాలా ఆరోగ్యంగా ఉంటారు. శారీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యంగాను ఎదుగుతారు. రోగాలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. తల్లిపాలు తాగితే ఆ రోగనిరోధక శక్తి వారికి సహజంగానే సమకూరుతుంది. తల్లిపాలలో లెక్కకు మించిన పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా ముర్రుపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ ,కొవ్వు, నీరు, చక్కెర, ప్రోటీన్లు, మినరల్స్ సమపాలల్లో ఉంటాయి. శిశువుకు సులభంగా జీర్ణం అవుతాయి. ప్రమాదకరమైన డయేరియా, న్యుమోనియా నుండి కాపాడుకోవచ్చు. బిడ్డకు పాలు పడుతుండడం వల్ల తల్లికి కలిగే ప్రయోజనాలు. పాలు ఇచ్చే తల్లుల్లో ఆక్సిటోసిన్ అనే రసాయనం స్రవించి అది ప్రసవం తరువాత అయ్యే రక్తస్రావాన్ని తగ్గిస్తుంది. బరువు స్వభావికంగా తగ్గుతోంది. దాంతో బరువు రిస్క్ ఫ్యాక్టర్‌గాగల అనేకజబ్బుల నుండిరక్షణ లభిస్తుంది. అనేక రకాల క్యాన్సర్ల నుండి రక్షణ ఉంటుంది.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

**మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుర్లపల్లి అంగన్‌వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కళావతి చంద్రశేఖర్‌రెడ్డి, ఎఎన్‌ఎం సుజాత, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు, అంగన్‌వాడి టీచర్ చంద్రకళ, మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలలో విటమిన్లు ఎక్కువ ఉంటాయని పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. జీరో నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు చాలా ప్రాముఖ్యత అన్నారు. 7 నెలల నుండి మూడు సంవత్సరాల వరకు అదనపు ఆహారం అందించాలి. దాంతో పాటు అంగన్‌వాడి సెంటర్‌లో ఏడు నెలల నుండి బాలామృతం, గుడ్లు అందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1975లో ఈ దేశంలో జనన మరణాలు అధికమవుతున్న సందర్భంలో ఐసిడిఎస్ బలోపేతం కావాలని బడుగు, బలహీన వర్గాలకు ఐసిడిఎస్ ఫలాలు అందాలని, నిధులు తగ్గించడం శోచనీయమని ఆ గ్రామ సర్పంచ్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు గర్భిణీలు, బాలింతలు కమిటి మెంబర్స్ పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

# 15 రోజుల్లో జూరాల ప్రాజెక్టుకు బీటీ రోడ్డు వేయాలి

**● జూరాల ప్రాజెక్టు రోడ్డుకు మంజూరైన 11 కోట్ల నిధులపై సమగ్ర విచారణ జరపాలి : పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్**

**అమరచింత, ఆగస్టు5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జూరాల ప్రాజెక్టు రోడ్డు కోసం 11 కోట్లు నిధులు మంజూరు చేసిన ఇప్పటి వరకు అధికారులు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రోడ్డు వేయడంలో ఎందుకు అలసత్వం జరుగుతుందని జూరాల ప్రాజెక్టు రోడ్డుకు మంజూరైన 11 కోట్ల నిధులపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు కృష్ణంపల్లి గ్రామ సెంటర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన జూరాల ప్రాజెక్టుకు రోజు వేలాది మంది సందర్శకులు వస్తున్నారని రోడ్డు బాగలేక సందర్శకులు ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో ఉంటే అభివృద్ధి చేయనని చెప్పిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేరి మక్తల్ నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధి చేశారని ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి 15 రోజుల్లో జూరాల ప్రాజెక్టుకు బీటీ రోడ్డు వేయకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే ఆత్మకూరు నుండి మూలమల్ల గ్రామం వరకు బీటీ రోడ్డు కోసం 8 కోట్ల నిధులుమంజూరైన రోడ్డు వేయకుండా నిధులను, ఎమ్మెల్యే, అధికారులు కుమ్మక్కై గోల్‌మాల్ చేశారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500కే వంట గ్యాస్ సిలిండర్, వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ అమలు చేస్తున్నామని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు. జూరాల ప్రాజెక్టు రోడ్డు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు గంటల పాటు జరిగిన ధర్నా సందర్భంగా ప్రయాణికులు, వాహనదారులు, ఇబ్బందులు పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు విష్ణు, ప్రకాశం, హనుమంత్ నాయక్, నాగునాయక్, గద్దం శ్రీకాంత్, వీరితో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్



జూరాల ప్రాజెక్టు రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ ధర్నా

## ఉత్తమ క్లబ్‌గా కల్వకుర్తి



గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** 2022-23 సంవత్సరంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలకు పలు అవార్డులు లభించాయి. సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో లయన్స్ క్లబ్ గవర్నర్ జూలూరి రఘు కల్వకుర్తి క్లబ్‌కు అవార్డులను అందించారు. ఉత్తమ క్లబ్ అధ్యక్షులుగా కలిమిచెర్ల రమేష్, ఉత్తమ కార్యదర్శిగా చిగుళ్లపల్లి శ్రీధర్, ఉత్తమ కోశాధికారిగా దుగ్గి వెంకటేష్‌లు ఎంపిక కావడంతో క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అందుబాటులో లేకపోవడంతో అన్ని అవార్డులను క్లబ్ కార్యదర్శి శ్రీధర్ అందుకున్నారు. క్లబ్ సభ్యులందరి సహకారంతో ఈ అవార్డు అందుకోవడంఆనందంగా ఉందని, రాబోవు రోజుల్లో మరింత సహకారాన్ని అందించాలని కోరారు. కల్వకుర్తి లయన్స్‌క్లబ్‌కు అవార్డులు రావడం పట్ల క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోశాధికారి గోవింద్ శ్రీనివాస్, మెంబర్షిప్ కమిటీ ఛైర్మన్ గుబ్బ కిషన్‌లు పాల్గొన్నారు.

## శ్రీతిమ్మప్పస్వామి దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి



పూజలు నిర్వహిస్తున్న న్యాయమూర్తి

**మల్దకల్, ఆగస్టు 05 ప్రభాతవార్త :** ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.కుషా సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాయమూర్తికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయంలో గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు శేషవస్త్రంతో న్యాయమూర్తిని చింతరేవుల ఈఓ కవిత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎజిపి మల్లెందొడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ



పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్న దృశ్యం

**మల్దకల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మల్దకల్ మండలంలోని ఉలిగేపల్లి, నాగర్ దొడ్డి గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం గురించి మండల పశువైద్యాధికారి డా. వినయ్ కుమార్ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా నివారణ టీకాలు వేయించుకోవాలని, పశువులకు ఉచిత నట్టల నివారణ మందులు కూడాపంపిణీ చేస్తున్నామనిఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని వివరించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 256 తెల్ల పశువులకు, 128 గేదెలకు గాలికుంటు టీకాలు వేసి, నట్టల నివారణ మందులు పంపిణీ చేయడంజరిగింది. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కె. వెంకటేశ్వర్లువిఎల్ఓ, రాఘవేందర్ ఎవిఐ, రాజేంద్ర విఏ, అర్జున్‌సింగ్ విఏ, రామాంజనేయులు ఒఎస్, మధు ఓఎస్‌లు పాల్గొన్నారు.

## మల్లికార్జున జయంతి వేడుకల్లో పాల్గొన్న వాకిటి శ్రీహరి



**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్యా కన్వెన్షన్ హాల్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు కీ॥శే॥ మల్లికార్జున్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించిన పెద్దలు హర్యానా గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ, మల్లికార్జున్‌గౌడ్ సతీమణి భాగ్యలక్ష్మమ్మ, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, పిసిసి జనరల్ సెక్రెటరీలు సంజీవ్ ముదిరాజ్, ప్రదీప్ గౌడ్, ముఖ్యనాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## తల్లిపాలతోనే ఆరోగ్య సమాజం



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గండీడ్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు పట్టిన తల్లి పాలతోనే ఆరోగ్యవంతమైన సమాజంనిర్మించబడుతుందని పిరట్వాన్‌పల్లి సెక్టార్ సూపర్వైజర్ మిరియాల అమృత కర్ణయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ, తల్లుల జీవితాలతో తల్లిపాల ప్రాముఖ్యత, దాని ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యమన్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండి పదార్థాలు, ప్రోటీన్ల వంటి పోషకాలన్ని తల్లి పాలల్లో సమతూకంలో ఉంటాయన్నారు. కాన్పు అయిన తర్వాత అరగంట నుంచి వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యత ముఖ్యమైందని, భావి ఆరోగ్యానికి బీజం వేసేది ముర్రుపాలేనన్నారు. ఈ పాలల్లో ఉండే ఇమ్యూగ్లో బులిన్లు, బిడ్డరోగ నిరోధక శక్తి రూపొందించడానికి తోడ్పడుతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రాజునాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడి కార్యకర్త గర్భిణీలు, బాలింతలు, తల్లులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు రెన్యువల్ చేసుకోండి

**మల్దకల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** ప్రస్తుతం రైతులకు లక్ష రూపాయలలోపు రుణమాఫీ జరిగినందున రెగ్యులర్‌గా రుణాలు చెల్లించిన రైతులు బ్యాంకులు సంప్రదించి రుణం రెన్యువల్ చేసుకోవాలని మల్దకల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గంగాధరం ఒక ప్రకటనలో తెలిపారు. రుణం రెన్యువల్ అయింది లేనిది తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికి రుణం మాఫీ అవుతుందని తెలిపారు. రుణం కడితే మాకు రుణమాఫీ వస్తుందో లేదో అనే అపోహ వదిలేసి రెగ్యులర్‌గా కట్టేవారు రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

# గృహలక్ష్మి పథకంను వెంటనే ప్రారంభించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్**



మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్

**అమరచింత, ఆగస్టు5, ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయల వ్యయంతో గృహలక్ష్మి పథకం వెంటనే ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన కేబినెట్ అసెంబ్లీలో గాని గృహలక్ష్మి పథకంను కేవలం వర్షాలకు కూలిన ఇండ్ల వారికి మాత్రమే వర్తింప చేస్తామని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం ప్రతి వ్యక్తికి కేవలం 5 కేజీలు ఇచ్చి, రాష్ట్రం వాటాగా ఇవ్వాల్సిన ఆరు కేజీల బియ్యంను కూడా కలిపి మొత్తం 11 కేజీల బియ్యం లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కనీస వేతనాల జీవోను సవరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దానిని వెంటనే సవరించి కూలీలు పెంచాలని కోరారు. దళితబంధులో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన వారందరికీ అందించాలని అన్నారు. 17వేల కోట్లు బడ్జెట్ ఈ పథకానికి కేటాయించిన ఆచరణలో మాత్రం తూతూ మంత్రంగా కొందరికి ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దశల వారీగా దళితబంధు ఇచ్చుకుంటూ పోతే దళితులందరికీ పథకం ఉండాలంటే 20 ఏళ్లు పట్టిన పథకం అమలు కాకపోవచ్చు అని ఎద్దేవా చేశారు. పై సమస్యలను పరిష్కారం దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు శంకర్, మహేందర్, బెక్కెం కురుమన్న, హనుమంత్ పాల్గొన్నారు.

# మోడీ పథకాలపై ఇంటింటి ప్రచారం



మోడీ పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్రమోడీ పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందిందని, 9 సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజల పాలిట ప్రధాని మోడీ దేవుడుగా నిలిచారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్ అన్నారు. శనివారం బిజినపల్లి మండలం శాయినపల్లి గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండా మణెమ్మ నాగేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ బియ్యం, సంవత్సరానికి 3 విడతలుగా రూ.2వేల చొప్పున రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛభారత్ క్రింద బాత్‌రూంలు మంజూరయ్యాయని, కేసీఆర్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందు పర్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ మరోసారి ఎన్నికలకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో నాయకులు శరత్ బాబు, మహేష్ ముదిరాజ్, కదిరే రాము, రామాచారి, బాలమణెమ్మ, ఆంజనేయులు, నిరంజన్, చిన్న రాయుడు, ఇంద్రసేనరెడ్డి తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



అరెస్ట్ అయిన యువజన కాంగ్రెస్ నాయకులు

**వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త:** రాష్ట్రం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, నాయకులు ఎర్ర శ్రీను, మండలాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్‌లను వారి వారి నివాసాల వద్ద శనివారం ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించారని, రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధిచెబుతామని హామీ ఇచ్చారు. అరెస్ట్ అయిన వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలోనాయకులు కొండలుయాదవ్, ఆంజనేయులుయాదవ్, మహేష్ నాయక్, రాహుల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కాటిక బుచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సంతాపం తెలిపి సభ్యులచే రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కాయితీ జయంత రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంజయ్య, ఈదమయ్య, ఎల్లమయ్య, సుఖ్‌జీవన్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీశైలం, అరుణ్, సిద్దు, రాజు, వినయ్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి ప్రచారం

**వెల్దండ, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండలంలోని గానుగట్టుతాండ గ్రామ పంచాయతీలోని బద్రీగానితాండ, ఇసుక బోడు తండాల్లో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రధాని మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ 9 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కేంద్రం ద్వారా వచ్చే పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మేమే ప్రవేశ పెట్టామని చెప్పుకోవడం సిగ్గుచేటుకరమన్నారు. గ్రామ గ్రామాన తిరిగి బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించి గెలిపించుకోవాల్సిన బాధ్యత తమందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వై.శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, నాయకులు జక్కుల దాతు, దువ్వాసి రామస్వామి, అందోజు శ్రీనివాసాచారి, కంఠం రవికుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ కార్మికుల త్యాగల ఫలమే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం



ధర్నా చేస్తున్న కార్మికులు

**కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** 43 రోజుల దీక్ష... 34 మంది ఆర్టీసీ కార్మికుల త్యాగల ఫలమే ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమని పలువురు ఆర్టీసీ కార్మికులు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలోశనివారం ఆర్టీసీ కార్మికులు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నామని, బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడంతోఎంతో సంతోషపడ్డామని, అంతలోనే గవర్నర్ ఆమోదించడం లేదని, ప్రతి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నారే కానీ ఆర్టీసీ విషయానికొస్తే చిన్న చూపు చూస్తున్నారని, ఇప్పటికైనా ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం బిల్లుపై ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## చిరు వ్యాపారులకు రూ.8లక్షల రుణం మంజూరు



చిరు వ్యాపారులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి పీఏసీఎస్ ద్వారా ఆరుగురు లబ్ధిదారులకు రూ. 8లక్షల రుణం మంజూరు చేసినట్లు పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి తెలిపారు. లబ్దిదారులు సకాలంలో రుణాలు చెల్లించి పీఏసీఎస్ సంస్థకు సహకరించాలని చైర్మన్ జనార్ధన్‌రెడ్డి కోరారు. లబ్దిదారులకు కార్యాలయ ఆవరణలో శనివారం చెక్కులను అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు రాముునాయక్, వెంకటయ్య, సీఈఓ వెంకట్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## తల్లిపాలే శ్రేయస్కరం

**- ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర లక్ష్మి నారాయణమ్మ**

**వీపనగండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం రైతు వేదికలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కథాలప్ప మాట్లాడుతూ... తల్లిపాలు చిన్న పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం లాంటివని అందుకు తల్లి చిన్న పిల్లలకు పాలివ్వాలని వారన్నారు. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహిస్తున్నారని , పోషక విలువలతో కూడిన కిట్ అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథాలప్ప, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి నారాయణమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మమ్మ, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, ఆయాలు పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు.

## అతిథి అధ్యాపకుల ధరఖాస్తులకు ఆహ్వానం

**కల్వకుర్తి రూరల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల కళాశాలలో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహించడానికి అర్హత కలిగిన నిరుద్యోగ మహిళా అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవచ్చునని కల్వకుర్తి మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల ప్రిన్సిపల్ దమయంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థులకు అతిథి అధ్యాపకులు బోధించుటకు వివిధ విభాగాల్లో ఖాళీ పోస్టుల వివరాలు ఇంగ్లీష్, గణితం, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, బాటని, ఫిజిక్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీజీ అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో55 శాతం మార్కులు పొంది ఉండాలని విద్యా బోధనలో గతంలో అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ మహిళా అభ్యర్థులు బయోడేటా, స్టడీ సర్టిఫికెట్లతో ఈ నెల 7,8,9 తేదీల్లో నేరుగా సీబీఎం కళాశాల ఆవరణలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల కళాశాలలో ధరఖాస్తు చేసుకోవాలనిప్రిన్సిపల్ దమయంతి కోరారు. మరిన్ని వివరాలకు 7993456838కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం



సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** అధికమాసాన్ని పురస్కరించుకుని శనివారం 33 మంది దంపతులచే శ్రీ శ్రీనివాస కళ్యాణాన్ని మక్తల్ కన్వెన్షన్ హాల్‌లో పండితులు నిర్వహించారు. శృంగేరి శారదా పీఠంలో వేద శిక్షకుడు రాఘవేంద్రచారి, వంశి, శామచారి, డివి చారి ఆధ్వర్యంలో నిర్వహించగా కళ్యాణోత్సవంలో అచలపక్ష నాయకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. హిందూ ధర్మశాస్త్ర ప్రకారం కాలక్రమేనా నాలుగు సంవత్సరాలకు ఒకసారి అధిక మాసంలో వస్తుందని అది సంవత్సరంలో ఏ మాసంలోనైనా రావచ్చని ఇప్పుడు శ్రావణమాసంలో రావడం విశేషమని అత్యంత పవిత్రమైనదిగా హిందువు భావిస్తూ పుణ్య కార్యక్రమాలు, పూజలు, వ్రతాలు, దేవతా కళ్యాణోత్సవాలు చేయడం అంత మంచి జరుగుతుందని అనుకూలమైన మాసం కావడం వల్ల 33 మంది దంపతులతో శ్రీనివాస్ కళ్యాణం నిర్వహించడం జరిగిందని దీని వల్ల లోక కళ్యాణార్థం మంచిదని అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు



ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ బి. అంబదాస్‌రావు అధ్యక్షతన లయన్స్ క్లబ్ సేవా భవనంలో డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. వెంకటేష్ ల్యాబ్ టెక్నిషియన్ డయామెటిక్ పరీక్షలు చేయగా క్యాంపులో 100 మందికి పైగా పరీక్షలు చేయగా 60 మందికి పైగా మధుమేహం వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు. వ్యాధికి సంబంధించిన ఆహారపు అలవాట్లు, తీసుకోవాల్సిన మందులు, తగు జాగ్రత్తలు పాటించాలని రోగులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ రీజియన్ ఛైర్ పర్సన్ ఎస్.రమేష్‌రావు, అడిషనల్ క్యాబినెట్ ట్రెజరర్ రూరల్ ఇంఛార్జి లయన్ రవికుమార్, కార్యదర్శి లయన్ వాదిరాజ్, కోశాధికారి లయన్ అంజన్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ లయన్ మామిళ్ల పృథ్వీరాజ్, డిస్ట్రిక్ ఛైర్ పర్సన్ లయన్ డివిచారి, లయన్ కట్ట వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**- కలెక్టర్ కార్యాలయం ఎదుట సెకండ్ ఏఎన్ఎంల నిరసన**

**వనపర్తి వైద్య విభాగం, ఆగస్టు5, ప్రభాతవార్త:** గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టు ఏఎన్ఎంలకు ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు సెకండ్ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎంలు నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2014 సంవత్సరానికంటే ముందు ఉద్యోగంలో ఉన్న వారిని రెగ్యులర్ చేస్తానని గతంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నేటికి ఇచ్చిన హామీ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు శుక్రవారం ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, దీంతో కాంట్రాక్టు ఏఎన్ఎంలను అక్రమ అరెస్టు చేయడం బాధకరమన్నారు. కాంట్రాక్టు ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ రద్దు చేసి రాష్ట్రంలోని ఆల్ కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు సెకండ్ ఏఎన్ఎంలు కృష్ణవేణి, లక్ష్మమ్మ, లావణ్య, పీడీసుమిత్ర, పద్మ, అనురాధ, శారద, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.




కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలు

## మందకృష్ణ మాదిగ, సంపత్‌కుమార్ భేటీ

### హైదరాబాద్ సంపత్‌కుమార్ గృహంలో బ్రేక్‌ఫాస్ట్ సమావేశం



**అలంపూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త :** మాదిగల భవిష్యత్తు వర్గీకరణ అంశం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 29 సంవత్సరాలుగా ఎన్నో రకాల ఉద్యమాలతో పోరాడుతున్న విషయం అందరికి తెలిసింది. ఎమ్మార్పీఎస్ మొదట స్థాపించి నప్పుడు సంపత్‌కుమార్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షునిగా పని చేశారు. ఉద్యమ స్పూర్తి ఉన్న సంపత్‌కుమార్ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర వహిస్తున్నారు. కనుక భవిష్యత్తులో మాదిగ జాతికి ఎల్లప్పుడు అండగా ఉండాలని సంపత్‌కుమార్‌కు వివరించారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వర్గీకరణ అంశంపై చర్చించి మాదిగ జాతి మొత్తం ఏకతాటిపై నిర్ణయం తీసుకోవాలని చర్చించారు. వర్గీకరణ సాధించడం కోసం మనజాతి రాజకీయ నాయకులను ఏకతాటిపైకి చేయాలని కోరారు. పూర్తిగా బాధలు తీసుకుని మన జాతి నాయకులను కలుపుకుని వర్గీకరణ కోసం ముందుకు పోదామని సంపత్‌కుమార్‌కు మందకృష్ణ మాదిగ వివరించారు.

## తల్లిపాలు అమృతం లాంటివి : సర్పంచ్



తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ, ఆగస్టు 05 ప్రభాతవార్త:** తల్లిపాలు అమృతం లాంటివని పుట్టిన ప్రతిబిడ్డకు తల్లులు తమ పాలను పట్టివ్వాలని ఉబ్బడితండా సర్పంచ్ శాంతిహరిసింగ్ అన్నారు. శనివారం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవని అన్నారు. మొదటి ఆరునెలల వరకు పాలు బిడ్డకు సంపూర్ణ ఆహారమన్నారు. బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాలని తల్లి పాలలోనే ఉంటాయని సర్పంచ్ ఈ సందర్భంగా సూచించారు. ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమమైన పౌష్టికాహారం తల్లిపాలేనన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిరుపతమ్మ, అంగన్‌వాడి టీచర్లు సోనమ్మ, తులసి, తిరుపతమ్మ, పాఠశాల టీచర్ భీంరెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**ఇటిక్యాల, ఆగస్టు 05 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులను మాఫీ చేసేందుకు రుణమాఫీని చేసేందుకు ముందుకు వచ్చి ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని అలాగే ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి అందులో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఇలాంటి గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవిప్రకాష్, జోగులాంబ ఆలయ కమిటి సభ్యులుసత్యం, నాయకులు నారాయణ నాయుడు, పరపూర్ణ, రాజు, నరసింహ, నాగరాజు, నరేష్, తిమ్మప్పగౌడ్, రఘు, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఉట్కూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను రైతు వేదిక దగ్గర నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ సావిత్రమ్మ మెడికల్ ఆఫీసర్ డా. సాయికుమార్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ గీత మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలను పట్టించాలని, తల్లి పాలలో కావాల్సిన పోషకాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

## కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన టిపిసిసి అధికార ప్రతినిధి స్టేట్ కో ఆర్డినేటర్ నందమోని దత్తాత్రేయ



కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం

**బాలానగర్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గత 31 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ నేత దత్తాత్రేయ మద్దతు తెలిపి కార్మికులు అందరికి 25 కేజల బియ్యం బ్యాగ్ నెలకు సరిపడా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్మికుల సమ్మె 31 రోజులు గడుస్తున్న ప్రభుత్వంస్పందించకపోవడంప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలపై స్పందించి వారి డిమాండ్‌లు నెరవేర్చాలని కోరారు. వారి సమస్యలు పరిష్కారం అయి నంత వరకుకాంగ్రెస్ పార్టీ అండగాఉంటుందని వారు కార్మికులకు ధైర్యం చెప్పారు.

## గద్వాల సిఐ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ ఛైర్మన్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త :** పట్టణంలోని సీఐ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో నూతనంగా విచ్చేసి ఇటీవలే గద్వాల సిఐ శ్రీనివాసులు సిఐ శ్రీనివాసులు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడు ఉంటూ ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలు పరిరక్షించాలని వారిని కోరారు. అనంతరం ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్‌ను కలిసి పట్టణంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల కోసం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి రెయిన్‌కోట్లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను, పూడూరు కృష్ణ, నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, రంజిత్‌కుమార్, నాగులుయాదవ్, జనార్ధన్‌రెడ్డి, బొట్టు సుధాకర్, భగీరథ, వంశీ ఉన్నారు.

# నేరాల నిర్మూలనకై శాంతిభద్రతల పర్యవేక్షణ

### - వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**వనపర్తి టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:** నేరాలనిర్మూలన, ప్రజల రక్షణ కోసం భద్రత కల్పించడంపై నాకా బంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నాకా బంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో 23 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కావడం జరిగింది. 87 వాహనాలు ఎలాంటి పత్రాలు లేనివాటిని సీజ్ చేయడం జరిగింది. 45 ద్విచక్ర వాహ నాలకు నంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని సీజ్ చేయడం జరిగింది. మొత్తం 132 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 7 త్రిబుల్ రైడింగ్ వాహనాలకు జరిమానా విధించడం, 58 ద్విచక్ర వాహనాలకు విత్‌ౌట్ హెల్మెట్ జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...అదుపులోకి తీసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌లలో ఒరిజినల్ డాక్యుమెంట్లు చూపించి వాహనాలను తీసుకు వెళ్లాలని ఆమె ఆదేశించారు. కొత్త వ్యక్తులు గానీ, నేరస్తులు గానీ వచ్చే అవకాశం ఉంటుందని నాకాబంది విషయం ద్వారా తెలుస్తుందని అందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యంవాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే 100 డయల్ ద్వారా, లేదా స్థానిక పోలీసులకు తెలియ జేయాలని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వల్ల నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చునని ఆమె తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి సర్దార్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి

**వీపనగండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, చైర్మన్ సరిత రవీందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి సర్దార్, లబ్ధిదారులైన మహేష్, తండ్రి తిరుపతి, రూ.2 లక్షల చెక్కు మహేశ్వరమ్మ, భర్త కార్తీక్ రూ.14వేల చెక్కులను వారి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో కల్వరాల గ్రామంలో బాధిత కుటుంబాలకు అనేక చెక్కులు అందజేశాం, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ సరిత రవీందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి సర్దార్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు. ఈ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కురుమయ్య, నరసింహారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి గౌడ్, రవీందర్‌రెడ్డి, కుమార్, మద్దిలేటి, బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్ఎంను రెగ్యులర్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ధర్నా




కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో రెండవ ఎఎన్ఎంలను, ఈసిఎఎన్ఎంలను, కాంట్రాక్టు ఎఎన్ఎంలందరిని రెగ్యులర్ చేయాలని వారి ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న రెండవ ఎఎన్ఎంలు వేల సంఖ్యలో ఉన్నారని తెలంగాణ ఉద్యమం సందర్భంగా కెసిఆర్ అనేక హామీలు ఇవ్వడం జరిగిందని తెలంగాణ వస్తే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి మాట తప్పారని, నిన్నమొన్న అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ఎఎన్ఎంలను అరెస్టు చేసి రాత్రి వరకు పెట్టడం దుర్మార్గమన్నారు. కరోనా సందర్భంగా ప్రజా ప్రతినిధులు ఆసుపత్రుల వైపు చూడడానికి కూడా భయపడిన సందర్భంలోఎఎన్ఎంలువారి ప్రాణాలను జీవితాలను పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి పని చేశారని అన్నారు. దాదాపు 20, 25 సంవత్సరాలుగా వృత్తిపై ఆధారపడి పని చేస్తున్న ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయకుండా నూతనంగా ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో వీరిస్థానంలో ఎంపిహెచ్‌డబ్ల్యు (ఎఫ్) రాత పరీక్షల ద్వారా తీసుకోవాలని ప్రయత్నం చేయడం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటియసి జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు రంగన్న, రెండవ ఎఎన్ఎంల సంఘం నాయకులు పద్మమ్మ, విద్యావతి, ఏఐటియుసినాయకులు ఆశన్న, కాశీం, ఎఎన్ఎం ప్రమీల సంధ్యారాణి, స్వప్న, శ్రీలేఖ, రెండవ ఎఎన్ఎంలు ఈసిఏఎన్ఎంలు, కాంట్రాక్టు ఎఎన్ఎంలు, 3వ ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# అమిస్తాపూర్‌లో పందుల బెడదను తొలగించండి

### ● ఇళ్ల పరిసరాల్లో పందులు విచ్చలవిడిగా విహారం ● పట్టించుకోని అధికార గణం



అమిస్తాపూర్‌లో పందుల విచ్చలవిడి విహారం

**భూత్పూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీలో పందుల బెడదను లేకుండా చూస్తామన్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పందులు అమిస్తాపూర్‌లోని ఐదు, ఆరో వార్డుల్లో విచ్చలవిడి విహారం చేస్తున్నాయి. ఇళ్ల మధ్యలో డ్రైనేజీలలో దుర్గంధం వెదజల్లుతున్నాయి. పందుల వల్ల వచ్చే మెదడువాపు, డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఈ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టలేకపోయారని అధికార పార్టీ ఐదోవార్డు కౌన్సిలర్ మూస కృష్ణవేణితో పాటు పార్టీ ఐదోవార్డు కమిటి అధ్యక్షుడు మూసబాలస్వామి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఛైర్మన్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది తక్షణం స్పందించి అమిస్తాపూర్‌లోని పలు వార్డుల్లో స్వైరవిహారం చేస్తున్న పందుల బెడదను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఫోర్‌వీలర్ డ్రైవర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ఫోర్ వీలర్ డ్రైవర్ యూనియన్ నూతన కమిటిని ఎన్నుకుంటున్న దృశ్యం

**ఉండవెల్లి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** శనివారం అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ హెడ్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో వెంకటస్వామి నూతన కమిటి డ్రైవర్ల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు వెంకటస్వామి, సలహాదారులు గజేంద్రరెడ్డి, అధ్యక్షులు నర్సన్నగౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతినాయుడు, కార్యదర్శి కర్ణాకర్, సహాయ కార్యదర్శి గనిమియా, సహాయ కార్యదర్శి విజయ్‌గౌడ్, కోశాధికారి సమీవుల్లా, జిల్లా ప్రచార కార్యదర్శి రామచంద్రుడు, పి.ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు మహేష్, బి. శేఖర్‌నాయుడులను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ క్యాబ్, మోటార్ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెరిగిన డీజిల్, పెట్రోల్ నిత్యావసర పశువుల ధరలకు అనుగుణంగా క్యాబ్ కిలో మీటర్ ధరలను నిర్ణయించాలి. యాక్సిడెంట్ భీమా రూ. 5.00.000 నుండి రూ. 10.00.000లకు పెంచాలని, సాధారణ మరణాలకు, అంగ వైకల్యానికి వర్తింపజేయాలన్నారు. బ్యాడ్జి రెన్యువల్, పెనాల్టీలు ఎత్తివేయాలని, మేళాలు పెట్టి కొత్త బ్యాడ్జీలు ఇవ్వాలని, పెంచిన గ్రీన్ టాక్స్ తగ్గించాలని, క్యాబ్‌లకు గ్రేటర్ హైదరాబాద్‌లో తగినన్ని పార్కింగ్ స్థలాలు కేటాయించాలన్నారు. బ్యాడ్జీలు, తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, హైర్ వెహికల్ ధరలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని, ఆగస్టు 20.8. 23న క్యాబ్ డ్రైవర్లు సమస్యల పరిష్కారానికై రవాణాశాఖ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి, తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టుజిల్లా అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు సహాయ కార్యదర్శి మాలిక్‌భాష, జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మికసంఘం, రాఘవేంద్ర, మధు, అడ్వకేట్ మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాలను సద్వినియోగం చేసుకోండి



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసిన దృశ్యం

**ఉట్కూర్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న నోట్ పుస్తకాలను శనివారం ఉట్కూర్ మండల పరిధిలోని ఎంపియుపిఎస్ నిడుగుర్తి పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటారు. నారాయణపేట జిల్లాను రాష్ట్రంలో ఉన్నత స్థానంలో నిలపడమే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమమే ఈ అభ్యసనమిత్ర ఇందులో భాగంగా ఈ 45 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు వాటి ఫలాలు సాధన కోసం విద్యార్థులకు ఈ వెలుగు నోట్ పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి అందించిన బుక్‌లెట్‌కు సంబంధించిన విషయాలను ఈ నోట్ పుస్తకాలలో ఎప్పటికప్పుడు రాసుకోవాలని వాటిని ప్రతి ఉపాధ్యాయుడు క్రమం తప్పకుండా రోజువారిగా పరిశీలించాలని కోరారు. ఈ 45 రోజుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఓ యజ్ఞంలా పూర్తిచేసి విద్యార్థుల స్థాయిలో పెంపుదలకు కృషి చేయాలని తద్వారా మన జిల్లాను విద్యాపరంగా ముందుకు తీసుకుపోవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రవిందర్‌తో పాటు జిల్లా క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ అధికారి శెట్టిరమేష్, ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అసెంబ్లీలో హరిత హోటల్‌కై ప్రస్తావన చేసిన మక్తల్ ఎమ్మెల్యే



దత్తపీఠంలో హరిత హోటల్‌కై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని పసుపుల గ్రామం దగ్గర దత్తపీఠంలో భక్తులకు వసతి కల్పనకై ప్రభుత్వం హరిత హోటల్ ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మూడవ రోజు అసెంబ్లీలో ప్రస్తావించారు. దత్తపీఠ క్షేత్రం దగ్గర ప్రభుత్వం హరిత హోటల్ ఏర్పాటు చేయడానికి ఉచితంగా స్థలం కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో కొలువై ఉన్న అతి పురాతనమైన దత్తక్షేత్రాన్ని దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుండి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పుసుపుల దత్త క్షేత్రానికి వెళ్లి స్వామిని దర్శించుకుంటారు. వచ్చిపోయే యాత్రికుల సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటారు. అందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సానుకూలంగా స్పందించి కృష్ణానదికి వరదలు వచ్చిన సమయాల్లో పుష్కరాల సందర్భంగా పరివాహక ప్రాంతాన్ని తను చూశా అని దత్తక్షేత్రం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అందులో భాగంగానే భక్తుల పర్యాటకుల కోసం హరిత హోటల్ ఏర్పాటు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమాధానం ఇచ్చారు.

## ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి



మట్టి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ముంత మల్లయ్య యాదవ్, విజయ్ కుమార్

**వీపనగండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రాన్ని గోపాలదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామంలోని వాగు నుండి బొల్లి గట్టు వరకు ఎస్‌డీఎఫ్ నిధుల నుండి ఎమ్మెల్యే 10 లక్షల రూపాయలతో మట్టి రోడ్డు కేటాయించారని రైతుబంధు సమితి సమన్వయ మండల అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌దిన్నె సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గోపాల్‌దిన్నె గ్రామం చాలా అభివృద్ధి చెందుతుందని , ఇకముందు కూడా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని, మట్టిరోడ్డుకు నిధులు మంజూరుచేసినందుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బాల్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్‌కురుమయ్య, నిరంజన్, శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కాశీశ్వర్‌రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## ఓబీపీ జిల్లా అధ్యక్షుడిగా కెబిఆర్ గౌడ్



నియామక పత్రం అందుకుంటున్న కెబిఆర్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 05 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడిగా కె. రాజా బాలచందర్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్ శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా కె. బాలచందర్ గౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర పార్టీనాయకత్వానికి జిల్లా పార్టీ నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్య తలు అప్పగించినందుకుగాను జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికికృషి చేయడంతో పాటు అన్ని నియోజక వర్గాల్లో పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తానని కెబిఆర్‌గౌడ్ తెలిపారు.

## నాయిబ్రాహ్మణులను గుర్తించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌బి నాయుడు

**మక్తల్, ఆగస్టు 05 ప్రభాతవార్త:** నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశాన్ని మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌బి నాయుడు హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రజలందరికి అందిస్తున్న ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. దేశంలోనే అనగారిన వర్గాలకు అతీతంగా పరిపాలన విధానంలో మార్పులు చేర్పులు చేసి ప్రతి కులవృత్తి పరంగా ప్రతి పేదోడి కుటుంబానికి లక్ష రూపాయలు ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని కులాలను మతాలను తన గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న నాయకుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రాము, రాజు పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ సుందరీకరణకు నిధులు

### ■ భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 05 ప్రభాతవార్త:** అమృత్ మహోత్సవంలో భాగంగా పాలమూరు రైల్వే స్టేషన్ సుందరీకరణకు నిధులు కేటాయించి స్టేషన్ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి వివరించాలన్నారు. పాలమూరు నుండి బెంగుళూరు వరకు వందే భారత్ రైలు ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తున్నందుకు పాలమూరు జిల్లా భాజపా తరపున శనివారం తెలంగాణ చౌరస్తాలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. మెరుగైన జాతీయ రహదారులతో పాటు రైల్వేశాఖ ద్వారా మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపివెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అచ్చుగట్ల అంజయ్య, జయశ్రీ, గడ్డం గోపాల్, నారాయణయాదవ్, ప్రవీణ్ యాదవ్, రాచాల శ్రీధర్, లక్ష్మినారాయణ, సరోజ పాల్గొన్నారు.



మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు

## మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**-ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు మెమోరాండం అందజేత**



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపల్‌లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శనివారం మెమోరాండం అందజేశారు.శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో దాదాపు 2050 మంది ఉద్యోగులు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని వారందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న వారందరిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సంఘం సలహాదారుడు నాగేష్ గెలిపారు.ఆయనతో పాటు ఎస్ .రవి ఖదీర్,పి. సంజీవ,డి.యాదగిరి,సిద్దులు,తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

## దోమల బారి నుండి రక్షణ కల్పిస్తాం

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి**



**శంషాబాద్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలందరికి దోమల నుండి పూర్తి రక్షణ కల్పిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.భారీ వర్షాలు కురిసి వెలిసినందున బస్తీలలో ఇళ్ల పరిసరాలలో డ్రైనేజీల వద్ద నిలిచి ఉండే నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా దోమల నివారణ మందులు పిచికారి చేయించుకున్నట్లు ఆమె తెలిపారు.ముందుగా శనివారం తన వార్డులో దోమల నివారణ మందను పిచికారి చేయడాన్ని ఆమె ప్రారంభించారు.అన్ని వార్డులలో బస్తీలలో ముఖ్యంగా మురికివాడలు చిన్న చిన్న గల్లీలలో వీటిని తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు.సీజనల్ వ్యాధులు కూడా ప్రభలే ప్రమాదం ఉన్నందున ప్రజలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని సుష్మామహేందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్,పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం



నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ శాలువతో సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాములుయాదవ్,

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :**
నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు శనివారం నాడు బంట్వారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆయనకు స్వాగతం పలుకుతూ అయనకు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రాములుయాదవ్ మాట్లాడుతూ. రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షులు ఖాజాపాష, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలు



**తాండూరు టౌన్ ఆగస్టు5,ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ పాఠశాలలో శనివారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికల పోటీ నిర్వహించారు.అందులో భాగంగా పాఠశాల విద్యార్థులు ,ఉపాధ్యాయులు,డైరెక్టర్ మణిమాల,పాఠశాల ప్రిన్సిపాల్ శివలీల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాఠశాలలో మొత్తం 17 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా అందులో విజేతగా మురళీ మనోహర్ రెడ్డి మొదటి స్థానంలో 67 శాతం ఓటింగ్‌తో గెలుపొందాడు.రెండవ స్థానంలో వైష్ణవి 45శాతం ఓటింగ్‌తో నిలిచింది.ఈ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందచడే కాకుండా విద్యార్థి దశ నుండే నాయకత్వ విలువలు తెలుసుకుని మంచి నాయకులుగా తయారవుతారని డైరెక్టర్ మణిమల,ప్రిన్సిపాల్ శివలీలలు పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్న మనిషిని ఆదుకోవడం ముఖ్యం

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు**

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త;**
అధికారం ముఖ్యం కాదని అపదలో ఉన్న మనిషిని అదుకోవడం ముఖ్యమని బంట్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిములు అన్నారు. శనివారం నాడు బంట్వారం మండల కేంద్రంలో సల్బాత్తాపూర్ గ్రామానికి చెందిన మొండి అనందం, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడని అన్నారు. అనందం వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ఇవ్వడంతో వారికి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, అయన వెంట సీనియర్ నాయకులు పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నర్సిములు,పురుషోత్తంరెడ్డిలు,

# గెలుపులో యువజన కాంగ్రెస్ కీలకం కావాలి

**-కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



యువజన కాంగ్రెస్ సమావేశంలో కరపత్రాలను విడుదల చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు5, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శతాబ్ద చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలు, ఆశయాలు ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికే కట్టుబడి ఉంటాయన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరు కాగా, సమావేశానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ ముందుకు సాగాలన్నారు. ఎన్నికల హామీలను గడపగడపకు చేర్చి ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తే కాంగ్రెస్ పార్టీ సులువుగా విజయం సాధిస్తుందన్నారు. రెండు ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, దేశ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతోనే రాష్ట్రంలో చేరికలు జరుగుతున్నాయని, దీనిని స్ఫూర్తిగా తీసుకుని పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, వివిధ మండలాల అధ్యక్షులు గుజ్జల మహేశ్, శ్రీరాములు, అండేకర్ రాజశేఖర్, దళపతిగౌడ్, జంగయ్యగౌడ్, శివ, భానుకిరణ్, శ్రీపతి, గౌని సురేష్‌గౌడ్, నవీన్, అభినవ్, రమేశ్, వసురాం, ఆంజనేయులు, ఇమ్రాన్, మల్లేశ్, సైదులు, గణేశ్, చందుహాజన్, సురేష్‌నాయక్, శివ, రాజేశ్, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్

**-వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు**
**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
కోహీర్ శ్రీనివాస్ ఖబర్దార్, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొండాపూర్ గోపాల్ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులపై మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు కోహీర్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను ఖండస్తు, కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్యాల ప్రవీన్‌కుమార్, సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి,తట్టెపల్లి యంపిటిసి శంకర్ మాట్లాడుతూ కోహీర్ శ్రీనివాస్ రాజకీయ వ్యభిచారీగా పార్టీలు మారుస్తు కాంగ్రెస్ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. రుణమాఫీ, పెన్షన్, రైతుబంధు, డబుల్ బెడ్ రూంఇండ్లు, నిరుద్యోగ భృతి తదితర విషయాలలో కేసిఆర్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. పెద్దేముల్ మండలం కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటని, ప్రస్తుతం బిఆర్‌ఎస్‌లో ఉన్న యంపిపి, యంపిటిసిలు కాంగ్రెస్‌లో గెలిచివారేనని అన్నారు. సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందంగా బిఆర్‌ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే ఇందిరమ్మ ఇండ్లు,పావల వడ్డి రుణాలు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ఉద్యోగులను,ఫీల్డ్ అసిస్టెంట్లను తీసివేయడం మళ్ళి వారిని విధుల్లోకి తీసుకోవడం దీనికోసం బిఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేయడంలో అర్థమేముంది అని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము నాయక్, డివై నర్సిములు, బోయిని అంజిలయ్య, గోపాల్, ఆర్.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

# హైకోర్టు తీర్పు హర్షణీయం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

**యాచారం, ఆగస్టు 5 ప్రభాతవార్త**
ఫార్మా రైతుల పక్షాన హైకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తెలిపారు. శనివారం యాచారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేస్తామని నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఆ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా మొదటగా రైతులను చైతన్యం చేసి పోరాడింది సిపిఎం పార్టీయేనని స్పష్టం చేశారు. విషం చిమ్మే విషతుల్య కంపెనీలు ఇక్కడ ఏర్పాటు చేయవద్దని ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమం సాగించామన్నారు. ఒకవేళ భూసేకరణ చేస్తే 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. చట్టం ప్రకారం రైతులకు వర్తించే నిబంధనలను అమలు చేయాలన్నారు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ వరకు ప్రభుత ్వం ఇచ్చిన నోటిఫికేషన్‌లోని నిబంధనలు అమలు చేయకుండా రైతులకు మోసం చేసి భూసేకరణ చేశారని, రైతుల పక్షాన ఉద్యమించిన సిపిఎం నాయకులను ప్రభుత ్వం కక్ష కట్టి జైలులో పెట్టారన్నారు. అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేశారన్నారు. ఏదేమైనా ఫార్మా రైతులకు న్యాయం చేయాలని వారి పక్షాన ఎర్ర జెండా అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత ్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులందరికీ పరిహారం ఇచ్చి, పునరావాసాన్ని కల్పించాలని ఆయన డి మాండ్ చేశారు. హై కోర్టు తీర్పు రైతుల పక్షాన రావడాన్ని సిపిఎం స్వాగతి స్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. మధు సూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు, నానక్‌నగర్ సర్పంచ్ దంతుక పెద్దయ్య, ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, తావునాయక్, ఫౌలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే తన జీవితం అంకితం

**-తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేసా**
**-మాజీ డిసిసిబి చైర్మెన్ లక్ష్మారెడ్డి**

**పెద్దేముల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
ప్రజలకు సేవ చేసేందుకు తన జీవితం అంకితం చేస్తానని మాజీ డీసిసిబి చైర్మెన్, ప్రస్తుత పీఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి సహకార సంఘంలో రైతులతో కలిసి ఆయన వరుసలో నిలబడి యూరియ సంచులు తీసుకున్నారు. ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను చైర్మెన్ అయిన, రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని అందుకు రైతులతో కలిసి యూరియ సంచులు తీసుకున్నానని అన్నారు. తట్టెపల్లి సహకార సంఘం అభివృద్ధికి ఎంతో కృషిచేసానని, ఇంకా కృషిచేస్తానని అన్నారు.నూతన కార్యాలయముతో పాటు సహకార సంఘంలో ఎరువుల నిల్వకోసం పెద్ద గోదాము నిర్మించామని గుర్తుచేశారు.అంతేగాకుండా రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో వారికి అందజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం యూరియ కొరత ఉన్న ఇప్పటి వరకు 500 టన్నుల పైగా తెప్పించి రైతులకు సరఫరా చేసామని అన్నారు. మునుముందు కూడా రైతులకు కావలసినంతా ఎరువులను తెప్పించి వారికి అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతే దేశానికి వెన్నెముక అని, రైతు లేనిదే రాజ్యము లేదని, అందుకు రైతుల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేస్తానని అన్నారు.



యూరియ సంచులను మోస్తున్న పి.లక్ష్మారెడ్డి

**ఎమ్మెల్యే బరిలో ఉంటా : మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి**
రానున్న అసెంబ్లి ఎన్నికలలో తాను ఎమ్మెల్యే బరిలో ఉంటానని మాజీ డిసిసిబి చైర్మెన్, ప్రస్తుత తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.బిజెపి పార్టీ టికెట్ ఇచ్చిన, ఇవ్వకపోయిన తాను తాండూరు అసెంబ్లి స్థానానికి ఎమ్మెల్యేగా పోటి చేస్తానని అన్నారు. గతం నుంచి ఇప్పటి వరకు తనకు ప్రజాదరణ ఉన్నం దున రెండు సార్లు సర్పంచ్‌గా, రెండు సార్లు పిఏసిఎస్ చైర్మెన్‌గా, డీసిసిబి చైర్మెన్ గా, తాండూరు మునిసిపల్ చైర్మెన్‌గా విజయం సాధించానని అన్నారు. ప్రజల ఆదరణకు తనకు ఉందని వారి మద్దతుతో ఎమ్మెల్యేగా పోటిచేస్తానని స్పష్టంచేశారు.

## పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు తాగించాలి

**-ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు**



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు

**కోట్‌పల్లి, ఆగస్టు 5,ప్రభాతవార్త :** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు త్రాగించాలని ఐసీడీఎస్ సీడీపీఓ కాంతారావు అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు తప్పనిసారిగా 6, నెలలు వరకు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లికి అదనపు ఆహరంతో పాటు 2, సంవత్సరాలు వరకు తల్లిపాలు తాగించాలని అంగాన్‌వాడీ కార్యకర్తలకు బాలింతలకు, గర్భిణీలకు సూచించారు. తల్లిపాలల్లో వ్యాధి నిరోదక శక్తి అధికంగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగిన వారిలో జ్ఞాపక శక్తి అధికంగా ఉండటంతో పాటు శరీర ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగని వారిలో తరచూ వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుదన్నారు.అనంతరం చిన్నారులకు అన్నప్రసన్న, అక్షరభ్యాసం చేయించారు,ఈకార్యక్రమంలో కోట్‌పల్లి గ్రామ సర్పంచు నక్కల విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్షి, వైద్యాధికారి గీత, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలబాలికలు, అయా గ్రామాల అంగాన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## అనాథ కుటుంబాలకు ఆర్థిక సహాయం

**బొంరాస్‌పేట్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
కిసాన్‌బంధు సతీష్,స్నేహ సౌజన్యంతో టీవివి రాష్ట్రకార్యదర్శి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందిన అనాథ కుటుంబాలకు ఆర్థికసహాయంను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబలలో పెద్దను కోల్పోయిన భాగ్యలక్ష్మికి పదివేల రూపాయల ఆర్థికసహాయంను అందించడం జరిగిందని,గత మూడు సంవత్సరాల నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వారు తెలిపారు.అనాథ కుటుంబాలకు సేవచేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనిల్‌కుమార్,గౌరారం గోపాల్,శ్రీనివాస్,అనిత ఠాకూర్, శ్రీప్రియ, సునీత, విజయలక్ష్మి,సీఆర్‌పిలు,ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్థికసహాయం అందిస్తున్న ఉపాధ్యాయులు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపరచాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్,ఆగష్టు 5, ప్రభాతవార్త:**
రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతపర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, వికారాబాద్ జిల్లా సర్వ సభ్య సమావేశం శనివారం పట్టణంలోని శ్రీ సాయిరాం ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశములో జిల్లా రెడ్ క్రాస్ సొసైటి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా సాయి చౌదరి, వైస్ చెర్మన్ గా సత్యన్నారాయణ గౌడ్, కోశాధికారిగా డాక్టర్ గంట దాలి నాయుడు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా నరసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బసవేశ్వర్, డాక్టర్ సాయి ప్రత్యూష్ గౌడ్, వేణుగోపాల్, అంబాదాస్ ల ు ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శంకరచారి, జిల్లా సహకార సొసైటి సీనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవే లక్ష్యం .!

**- రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న శుభప్రద్ పటేల్.

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
సామాజిక సేవే లక్ష్యంగా ఎస్‌ఎస్‌పి చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీవాణి ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శుభప్రద్ పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉచితంగా నోట్ బుక్స్‌ను అందజేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా గతంలో కళాశాల మైదానంలో ఈవ్‌టీజింగ్ సమస్యను పరిష్కరించిన శుభప్రద్ పటేల్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామాంజనేయులు, నాయకులు ముస్తఫా పటేల్, అబిద్ చౌష్, యువసేన సభ్యులు భాను ప్రసాద్, కుర్వ బాలు, శ్రీశైలం, బాలు గౌడ్, రాము గౌడ్, నరేష్ గౌడ్, సచిన్, విజయ్, చందు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణానికి భూమిపూజ



అవుశాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు గది నిర్మాణం కొరకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**
పాఠశాల స్థాయిని బట్టి ప్రభుత్వం టీచర్లను నియమించకుండా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరినవలభిస్తుందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల పరిషత్ నిధులతో నిర్మించే అదనపు గదికి ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తరగతులను బట్టి ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించడం లేదని అన్నారు. బీద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆటాలడటం సరికాదని అన్నారు. ఈ కారక్రమంలో సర్పంచ్ ఏనుగు కావేరి, గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, వామన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్.

**బొంరాస్‌పేట్,కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నివాసంలో వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన సుమలత తండ్రి నర్సింలు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో పొందుతున్న వారికి 2లక్షలు,కొడంగల్ మండలం అప్పయిపల్లికి చెందిన గుండమ్మ 2లక్షల 50వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు.ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ అన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**కొడంగల్,ఆగస్టు5,ప్రభాతవార్త :**
ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా యువసేన ఫ్రెండ్స్ అధ్వర్యంలో 6వ తేది ఆదివారం నాడు ఉదయం 10గంటలకు కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరంను తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ముఖ్య అథితులుగా శ్రీరామ్ జేసిజే కొడంగల్, డా,,రవిశంకర్ డిజీఎచ్,ప్రారంభకులుగా డా,,రవీంద్రయాదవ్ డిప్యూటీ డిఎంఎచ్ఓ,డా,,సాకేత్,రాములు సిఐ,డా,,బస్వరాజ్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.యువకులు అధికసంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరంను విజయవంతం చేయాలని అన్నారు.